క్లుప్తంగా

ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం



రూ.50 వేలు నగదును అందిస్తున్న దృశ్యం

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి ఆదివారం దారా వెంకటరామారావు, లక్ష్మీల కుమారులు మణికుమార్, లక్ష్మణ్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

అమర వీరుల ఆశయాలు సాధించాలి



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్

ఏన్కూరు: అమర వీరుల ఆశయ సాధనకు పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని చెరువుకట్టబజార్‌లో అమరవీరుల స్థూపాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పేద ప్రజల హక్కులు కోసం రాజీలేని పోటారాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు రంజిత్‌కుమార్, వీరభద్రం, భూషయ్య, రమణయ్య, నాగేశ్వరరావు, జగన్మాదం, రోశయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్యం కోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: జన చైతన్యం కోసం అధ్యాయన కేంద్రం పని చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు సూచించారు. వైరాలో రాజకీయ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి 14 ఏట ప్రవేశించిన సందర్భంగా వైరాలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టడీ సర్కిల్ ద్వారా వారికి అవగాహన కలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్, నాయకులు వీరభద్రం, నాగేశ్వరరావు, సమత, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారురాలికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

ముదిగొండ: మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన తుపాకుల తిరుపతమ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం మచ్చా వీరయ్య భవనంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం ఆమెకు అందచడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య పాల్గొన్నారు.

ఖమ్మం తరలిన పొంగులేటి అభిమానులు



ఖమ్మం తరలివెళ్తున్న పొంగులేటి అభిమానులు


తల్లాడ: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు ఆదివారం ర్యాలీగా ఖమ్మం తరలి వెళ్లారు. శ్రీనివాసరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లారు. పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంబురాలు

- వాడవాడలా కేక్‌కటింగ్‌లు
- ఇంటింటా రంగవల్లుల సందడి..

నూతన సంవత్సర సంబురాలు అంబరాన్ని అంటాయి. శనివారం అర్ధరాత్రి నుంచి పట్టణంలో భారీగా బాణసం చాకాల్చి.. కేక్‌లు కట్‌చేశారు. హ్యాపీ న్యూ ఇయర్.. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఆనందంతో కేరింతలు కొట్టారు. అన్నదానాలు నిర్వహించారు. ఆదివారం ఆలయాలలో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ఇళ్ల ముంగిట నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వేసి రంగవల్లులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా సీఎస్ఐ చర్చిలో దివ్య బలి పూజ నిర్వహిస్తున్న ఫాదర్



సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..



కారేపల్లి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మధిరలో ఆకట్టుకుంటున్న ముగ్గులు



కల్లూరురూరల్: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపలి: కేక్‌కట్ చేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డాక్టర్‌మట్టా దయానంద్



ఎర్రుపాలెం: భీమవరంలో రంగవల్లులు దిద్దుతున్న సర్పంచ్ జయలక్ష్మి



సత్తుపల్లిటౌన్: కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు



ముదిగొండలో..



తల్లాడ: అన్నారుగూడెంలో.. కేక్‌కట్ చేస్తున్న తల్లాడ ఎంపీపీ శ్రీనివాసరావు



ఏన్కూరులో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొణిజర్లలో కేక్ కట్ చేస్తున్న స్థానికులు

ప్రజలు, కార్యకర్తలే నా బలం



వైరాలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలే తన బలం, బలగం అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎన్ని బేదాభిప్రాయాలు ఉన్నా ఈ నూతన సంవత్సరంలో కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ సీతారాములు, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనక దుర్గ, కవిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు



మధిర: పురప్పట్టు సేవ నిర్వహిస్తున్న మల్లాది వాసు

మధిర: పట్టణంలోని వర్తక సంఘం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా 17వ రోజు ఆదివారం మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతుల ఆధ్వర్యంలో గోదా అమ్మవారికి మొదటి హారతి, మొదటి సారె ఇచ్చారు. అనంతరం పురప్పట్టు సేవ జరిగింది. అదే విధంగా వారి ఆధ్వర్యంలో కవాట ఉద్ఘాటనం (ద్వారములు తెరుచుట) చేసి స్వామివారిని భక్తులకు దర్శనమిచ్చారు. పాసుర విన్నపం, అష్టోత్తర పూజ, సేవాకాలం, తీర్థ గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్ సేవ, దీపోత్సవం జరిగాయి.

వేణుగోపాలస్వామి దేవాలయంలో..



కల్లూరు వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కల్లూరు: ధనుర్మాసంను పురస్కరించుకుని కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్‌వీడీ ప్రసాద్, ప్రధాన అర్చకులు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, 149 కలశాలతో పంచామృత అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ



పెనుబల్లి: వృద్ధులకు రగ్గులు పంపిణీ చేస్తున్న స్నేహ స్ఫూర్తి ట్రస్టు సభ్యులు


తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామంలో ఆదివారం వృద్ధాశ్రమాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ప్రారంభించారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడారు. పేదలకు సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఫాస్టర్ సాల్మన్, కరుణ, ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుబల్లి: స్నేహ స్ఫూర్తి ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసినట్లు ట్రస్టు డైరెక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్టు సభ్యుడు తోటకూర నాగేశ్వరరావు ఇచ్చిన ఆర్థిక సాయంతో మండలంలోని సూరయ్య బంజర్, అగ్రహారం గ్రామాలతో పాటు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామాల్లోని 40 మంది వృద్ధులకు సీతాకాలంలో చలి నుంచి కాపాడుకునేందుకు రగ్గులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్లు వేముల రవికుమార్, శ్రీనివాసరావు, తోటకూర నాగేశ్వరరావు, గ్రామస్తులు వేణు, శ్రీను, వెంకటేశ్వరరావు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ..

పెనుబల్లి: మండలంలోని ముత్తగూడెం సీయోను ప్రార్థనా మందిరంలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు చర్చి పాస్టర్ కొలికపోగు నోవాకు తెలిపారు. ఇందూరి సత్యనారాయణ ఇచ్చిన విరాళంతో చర్చిలోని 70 మంది వితంతు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు పాస్టర్ నోవాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సాయం చేస్తున్న ఇందూరి సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వరరావు, కోట రాఘవులు, కొలికపోగు చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని సిద్దారం గ్రామంలో ఆదివారం క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నల్లగట్ల మోహన్, స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నల్లంటి ఉదయలక్ష్మి జానకీరామ్, ఏఎస్సై జయబాబు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ల యోబు, దానేలు, రాంబాబు, రాఘవులు, చిత్ర కళాకారుడు పిచ్చయ్య, కృష్ణయ్య, నవీన్ క్రీస్తుం సంఘం సభ్యులు పాల్గొన్నారు.



తల్లాడ: నూతనకల్‌లో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

ఉమ్మడి ఖమ్మంజిల్లా సింగరేణి సంఘం ఇన్‌చార్జ్‌గా నందునాయక్

సత్తుపల్లిటౌన్: ఉమ్మడి ఖమ్మంజిల్లా సింగరేణి సంఘం ఇన్‌చార్జ్‌గా సత్తుపల్లి పట్టణానికి చెందిన బాణోతు నందునాయక్‌ను నియమిస్తూ ఎల్‌హెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, నంగారాభేరి వారు నియమించారు. ఈ నియామకపత్రాన్ని ఆదివారం నందునాయక్‌కు అందించారు.

ఆత్మీయకలయిక సభకు తరలిన అభిమానులు

సత్తుపల్లి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మంలో జరిగే ఆత్మీయకలయిక సభకు సత్తుపల్లి మండలం నుంచి తుమ్మల అభిమానులు, టీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా టీడీపీ



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర నేత సాంబశివరావు

కారేపల్లి: తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ తిరుగులేనిశక్తిగా ఎదగనుందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు అన్నారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. అంతకు ముందు టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. టీడీపీ జిల్లా నాయకులు శ్రీనివాసరావు, అప్పారావు, భాస్కర్‌రావు, రామారావు, ఎం.డీ.యాకూబ్, కోటాచారి, రమేష్, చిన్ని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థిక సాయం..



దివ్యాంగులకు ఆర్థిక సాయం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: దివ్యాంగులకు సాయం చేయడంలో వైరా లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందని లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ నంబూరి మధు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పల్లిపాడుకు చెందిన ఇద్దరు దివ్యాంగ చిన్నారులకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. లయన్ పదిల పుష్పలత జన్మదినం సందర్భంగా ఈ సాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపేందర్‌రావు, ప్రభాకర్, ప్రసాద్, రాంబాబు, వెంకటేశ్వరరావు, సునీత పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్లు పంపిణీ

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రజలకు వార్డు కౌన్సిలర్ కోనా ధనికుమార్, సుచరిత దంపతుల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను, మిఠాయిలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షుడు మాగం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోనా ధనికుమార్ మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

కల్లూరు రూరల్: మండలంలోని పెద్ద కోరుకొండి, చిన్నకోరుకొండి, వెంకటాపురం, చెన్నూరు, ఎర్రబొయినపల్లి గ్రామాల్లో 2023 దైవార్చన క్యాలెండర్లు మతగురువులు జోజిబాబు, నరేష్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, సంఘ పెద్దలు, యువతి యువకులు, సంఘస్తులు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆదర్శంగా ఉండాలని రాజకీయాల్లోకి వచ్చా



క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

కారేపల్లి: కారేపల్లిలో వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్‌లాల్ క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్గీయులు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్ నుంచి ర్యాలీ బస్టాండ్ సెంటర్‌కు చేరుకుంది. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ క్యాంపు కార్యాలయం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు వీరేందర్, హన్మకొండ రమేష్, ఎంపీటీసీ వసంత, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీం కోరేగావ్ విజయ దివాస్

కారేపల్లి: మాల మహనాడు ఆధ్వర్యంలో కారేపల్లిలో ఆదివారం భీం కోరేగావ్ శౌర్య దివాస్‌ను నిర్వహించారు. బానిస సంకెళ్ల విముక్తి కోసం పీష్వా రాక్షస సైన్యంపై పోరాడిన మహా వీరులను స్మరిస్తూ, విజయోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమందుల రాములు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాల మహనాడు నాయకులు పేరుమల్లపల్లి భాస్కర్, గుంటెటి వీరబద్రంలు మాట్లాడారు. మహా వీరుల పోరాటం మతతత్వ శక్తులకు హెచ్చరికలాంటిదన్నారు. ఈ శౌర్య విజయాన్ని పురస్కరించుకోని అమరవీరుల స్థూపాన్ని భీమనది ఒడ్డున కోరేగావ్ గ్రామంలో నిర్మించడం జరిగిందన్నారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ అమరవీరుల స్థూపం దగ్గర జనవరి నూతన సంవత్సరాన్ని శౌర్య దివాస్‌గా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, వెంకటేశ్వర్లు, పీరయ్య, అనీల్, టోనీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాలమహానాడు నాయకులు

ముక్కోటికి ఆలయాలు ముస్తాబు..

సత్తుపల్లిటౌన్: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్తుపల్లిలోని శ్రీకోదండ రామాలయం, శ్రీగీతాజ్ఞానమందిరం, వేంకటేశ్వరస్వామి ఆలయం, బేతుపల్లి రామాలయం, తుంబూరు నృసింహస్వామి ఆలయంలలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉత్తర ద్వారదర్శనం కోసం ఆలయాలను ముస్తాబు చేశారు. ఇందుకోసం ఆలయాల వద్ద ప్రత్యేక బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేశారు. తెలవారుజామున 4.30 గంటల నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



ముస్తాబైన శ్రీకోదండ రామాలయం

ముదిగొండ చారిత్రాత్మకమైనది..

ముదిగొండ: ముదిగొండ గ్రామం చారిత్రాత్మకమైనదని ఒకప్పుడు చాళుక్యులు ఈ గ్రామాన్ని రాజధాని కేంద్రంగా చేసుకుని పరిపాలించేవారని ఎన్ఆర్ఐలు ముదిగొండ కిరణ్, ముదిగొండ చంద్రశేఖర్, ముదిగొండ లక్ష్మి, ముదిగొండ స్వర్ణకుమారిలు అన్నారు. ముదిగొండలోని వీరభద్రుని ఆనవాళ్లు, లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం వారు సందర్శించారు. అమెరికా నుంచి వచ్చిన వీరికి ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ముదిగొండ గ్రామాన్ని సందర్శించి అనంతరం ముదిగొండకు సంబంధించిన చరిత్ర, కొన్ని శిలా శాసనాలు, ఆనవాళ్లు తమ దగ్గర ఉన్నాయని, వాటితో పాటు కొంత సమాచారాన్ని సేకరించాలని గ్రామస్తులతో అన్నారు. దేవాలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్ఆర్ఐలకు ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మందరపు లక్ష్మి, వైస్ ఎంపీపీ దామోదర్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐలను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు